


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ప్లస్సా.. మైనస్సా

బూత్‌ల వారీగా అభ్యర్థుల లెక్కలు

కేడర్ అంచనాలు కాస్తంగా ఎక్కువగా కనిపిస్తున్నా అభ్యర్థులు మాత్రం సొంతంగా వేసే అంచనాలు. లెక్కలు అన్నీ ఇప్పటి వరకు ఇంకా పక్కాగా తేల లేదు. గెలుపు, ఓటమిలను పక్కనపెట్టి మెజారిటీ ఎంతనేదే అభ్యర్థుల అసలు లక్ష్యంగా కనిపిస్తోంది. ఆ దిశగానే పోలింగ్ ముగిసి వారం గడుస్తున్నా ఇంకా పక్కాగా లెక్క తేలలేదు. కేవలం తాము వేసుకున్న అంచనాల ప్రకారం ఆయా ప్రాంతాల్లో సానుకూలత, వచ్చే మెజార్టీ మాత్రమే లెక్కించగలిగారు. కొంత మంది ముఖం చాటేసి ఏ రూపంలో నష్టపరిచింది కూడా లెక్క కట్టేశారు.

- పోలింగ్ జరిగి వారం గడచినా కొనసాగుతున్న సమీక్షలు
- నియోజకవర్గాల వారీగా అంచనాలపై ఆరా
- ఎంపీ అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్
- అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నాడు విజేత ఎవరో.. ఓటమి చెందేది ఎవరో.. టూకీగా ఓ లెక్కకు వచ్చింది. అయినా గడిచిన వారం రోజులుగా తాము పోటీచేసిన నియోజకవర్గాల్లో అటు వైసీపీ, టీడీపీ రెండు పదేపదే బూత్‌ల వారీగా తమ బలాబలాలను క్షేత్రస్థాయిలో ఆరా తీశాయి. ఏ ఏ గ్రామాల్లో తమకు సానుకూలత వచ్చింది. ఫలితంగా ఎంత మెజార్టీ వస్తుంది ? అనే అంచనాలు ఒకరు, మరెన్ని గ్రామాల్లో తమ అంచనాలు తల్లకిందులయ్యాయి.. వచ్చే మైనస్ ఎంత ? అని ఆరా తీయటంలో ఇంకొకరు ? బిజీబిజీగా ఉన్నారు. కూటమి పక్షాన క్షేత్రస్థాయిలో క్యాడర్ మాత్రం ఓటరు నాడి తమ వైపే ఉందని, ఏ మాత్రం డోకా లేకుండా కచ్చితమైన మెజారిటీ వస్తుందని, ఇప్పుడు తమ పరిధి లోనే లెక్కకట్టి అభ్యర్థులకు చేరవేశారు. కొంచెం తేడా పాడా వచ్చినా మెజారిటీ ఖాయమనే రీతిలోనే వీరంతా ఇప్పటికే తమ నివేదికల్లోనూ పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రక్రియ ఆరంభమైన దగ్గర నుంచి పోలింగ్ ముగిసేంత వరకు ఎన్నికల ప్రక్రియలో గెలుపు ఓటమిలు నిర్దేశించే క్రమంలో ప్రతి నియోజకవర్గానికి వేళ్ల మీద లెక్కించే కొందరు నేతలు ఉంటారు. ఈసారి పొద్దుపోయే వరకు మహిళా ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనటం, పొరుగు ప్రాంతాల నుంచి వేలాది మంది నియోజక వర్గాలకు చేరి తమ ఓటు హక్కును వినియోగించుకో వడం, ఇప్పటి వరకు సైలెంట్‌గా ఉన్న మరికొన్ని వర్గాలు ఎవరూ ఊహించని రీతిలో పోలింగ్ కేంద్రాలకు తరలి రావడం ఈ పరిణామాలను ఇప్పటికే క్షుణంగా అధ్యయనం చేశారు. దెందులూరు నియోజక వర్గంలో పోటీ నువ్వా నేనా అన్నట్లుగా ఆది నుంచి పోలింగ్ వరకు సాగింది. ఓటర్లు రెండు వైపులా అనుకూలంగా మొహరించారు. వీరు కాక తటస్తులు, రైతు వారి వర్గం, మహిళలు ఇక ఏ వైపు మొగ్గు చూపారు అనేది ప్రతి ఊరి నుంచి లెక్క కడుతున్నారు. ఎందుకనంటే అత్యంత కీలకమైన ఈ నియోజకవర్గంలో నువ్వా నేనా అనే విధంగా ఎన్నికలు సాగటంతో ఇక్కడ అంచనాలకు వచ్చేందుకు సీనియర్లు ఇప్పటికే ఆ పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇంకోవైపు కూటమి పక్షాన మూడు పార్టీలకు చెందిన కేడర్ ఏకపక్షంగా పోలింగ్‌లో పాల్గొన్నారా ? లేక ఎవరైనా పక్కచూపులు చూశారా ? ఈ కారణంగా నష్టం జరిగిందా ? అనే దానిపై ఇప్పుడు ఈ వారం రోజులు ప్రత్యేక అధ్యయనమే చేశారు. ఎందుకనంటే ఆది నుంచి ఓటు బదిలీ సక్రమంగా సాగితేనే కూటమికి అనుకూలత మరింత పెరుగుతుందని, ఆ దిశగానే ముందు నుంచి అన్ని ప్రయత్నాలు నేతలు చేసినా కిందిస్థాయి కేడర్ అనుగుణంగా స్పందించింది లేనిది అన్ని నియోజక వర్గాల్లోనూ ఎక్కడికక్కడ అంతర్గత ఆరా తీస్తూ వచ్చారు.



అభ్యర్థులు ఎక్కడికక్కడే

ఎన్నికల సమరాంగణంలో 180 రోజులపాటు తీరిక లేకుండా సీట్లు ఖరారు వరకు ఎత్తులు, పైఎత్తులతో అన్ని పార్టీలు నిమగ్నం అయ్యాయి. పోలింగ్ జరిగేంత వరకు చివరి అంకంలో అనుకూలతలు, వ్యతిరేఖత లెక్క కట్టడంలో పోటీ చేసిన అభ్యర్థులు తమకు స్పష్టమైన సంకేతాలు వచ్చేలా క్షేత్రస్థాయిలో ఆరా తీసి మరి అంకెలు కూడారు. ఓ వైపు కూటమి అభ్యర్థులు ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో తమదే పైచేయి కాగలదని, ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. మెజార్టీలు క్యాడర్ ఆశించినట్లు ఉంటే ఆసాంతం ఫలితాలు ఏకపక్షమేనని అభ్యర్థులు భావిస్తున్నారు. లేదా మెజారిటీ మొదటి రౌండ్ నుంచి అరకొరసాగితే పరిస్థితి ఇంకో రకంగా ఉంటుందని, వైసీపీ అభ్యర్థులు భావిస్తున్నారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలోని దెందులూరు, ఉంగుటూరు నియోజక వర్గాలపైనే ఎక్కువ మంది బెట్టింగ్‌లకు దిగుతున్నారు. ఒకటికి రెండు పెంచి మరీ ఇస్తామంటూ ఎవరైనా సిద్ధమా అంటూ ప్రేరేపిత కామెంట్లు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో బలం, బలహీనతలపై ఇంకోసారి సరిచూసుకునే క్రమంలో అభ్యర్థులంతా ఉన్నారు. ప్రత్యే కించి టీడీపీ సీనియర్లు అంతా ఇప్పటికే నలుదిక్కులా అంచనా వేసి నమోదైన పోలింగ్ శాతాన్ని పరిగణనలోకి తీసుకుని గ్రామాల వారీగా తమ అనుకూలతలను ఇప్ప టికే అభ్యర్థులకు చేరవేయటం, దీనిపైనే ఇప్పుడు తుది కసరత్తులో అభ్యర్థులంతా ఉన్నారు. వాస్తవానికి పోలింగ్ ముగిసిన వెంటనే పోటీ చేసిన అభ్యర్థులంతా తమకు తోచిన ప్రాంతాలకు వెళ్ళి కొన్నాళ్ళు సేద తీరుతారు. కాని అర డజను మంది అభ్యర్థులు మినహా మిగతా వారంతా ఎక్కడికక్కడ నియోజక వర్గాల్లోనే మకాం వేశారు.



పుట్టా మహేశ్‌కే మొగ్గు

అసెంబ్లీ పార్లమెంట్‌కు ఒకే దఫా ఎన్నికలు జరిగినందున ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేసిన వారంతా సమాంతరంగా ఎంపీ అభ్యర్థిని బలపరిచారా ? లేక ? క్రాస్ ఓటింగ్‌కు దిగారా ? అన్నది ఇప్పుడు ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది. దీని దరిమిలా నియోజకవర్గాల్లో ఎంపీ అభ్యర్థుల బలా బలాలను, అంచనా వేస్తున్నారు. ఎందుకనంటే బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులనే అటు వైసీపీ, ఇటు కూటమి రంగంలోకి దింపాయి. కూటమి అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ స్వల్ప వ్యవధిలోనే నియోజకవర్గాల్లో దూసుకు వెళుతున్నారు. ఎక్కడ ఏ వివాదం లేకుండా కొందరి కోర్కెలను తీర్చారు. మరికొందరిని ప్రసన్నం చేసుకుని భద్రత కూడకట్టుకునే ప్రయత్నం లోనూ ఆయన సఫలీకృతం అయ్యారు. నూజివీడు, ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు వంటి నియోజక వర్గాల్లో బీసీ ఓటర్లను ప్రత్యేకంగా పుట్టా మహేష్ ఆకర్షించగలిగారని కూటమి ఒక అంచనాకు వచ్చింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు అంకెలు తగ్గకుండా కూటమి అసెంబ్లీ అభ్యర్థులకు మెజార్టీ వస్తుందని, సమాంతరంగా అంతే మొత్తంలోనూ కొంచెం అటు ఇటుగా ఎంపీ అభ్యర్థికి ఓట్లు పడ్డాయని లెక్కకట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో కుక్కునూరు, వేలేరుపాడు, టి.నర సాపురం, కొయ్యలగూడెం వంటి ప్రాంతాల్లో ఎంపీ కూటమి అభ్యర్థి మహేష్ వైపే సానుకూలత ఉందని, ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. వైసీపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌కు చాలాచోట్ల మైనార్టీలు, ఇతర వర్గాలు మొగ్గు చూపారని, బీజేపీపై వ్యతిరేఖత కలిగిన ఓటర్లు అంతా ఆ వైపుకే కదిలారని చెబుతున్నారు.

వలంటీర్లు.. ప్రజలకు ఐదేళ్ళుగా సేవలందించారు. అధికార పార్టీ ఒత్తిడికి గురై వేలాది మంది రాజీనామాలు చేశారు. ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. ఇలాంటి వీరంతా ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. రాజీనామా చేసి తప్పు చేశామంటూ మదన పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం తిరిగి రాకపోతే తమ పరిస్థితి ఏమిటోనంటూ ఆందోళన చెందుతున్నారు.



ఇప్పుడేం చేద్దాం..!

రాజీనామా చేసి తప్పు చేశామా?

మాజీ వలంటీర్ల కుంగుబాటు

- కూటమి ప్రభుత్వం వస్తుందని బలంగా ప్రచారం
- రాజీనామా చేయని వారికి యథావిధిగా వేతనం
- వచ్చే ప్రభుత్వంలో పది వేల వేతనంతో జాక్‌పాట్

ఏలూరు రూరల్, మే 20 :

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి 50 కుటుంబాలకు ఒకరు చొప్పున రూ.5 వేలు వేతనంతో జిల్లాలో 9,732 మంది వలంటీర్లను నియమించింది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండడంతో ఎంతో మంది యువకులు వీటిపై ఆసక్తి కనబ రిచారు. 605 సచివాలయాల్లో వీరు విధులు నిర్వహించేవారు. ప్రభుత్వ పథ కాలను లబ్ధిదారులకు చేర్చడం, రేషన్ పంపిణీ వంటి విధులను కేటాయించా రు. ప్రజలతో మమేకమైన వలంటీర్లను ఎన్నికల్లో వినియోగించుకోవడానికి వీలు గా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర వంటి పురస్కారాలను ప్రభుత్వం ప్రక టించింది. ప్రతిపక్షాల ఫిర్యాదుతో ఎన్ని కల కమిషన్ వలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచింది. ఐదేళ్ల పాటు వీరితో పనులు చేయించుకున్న సర్కార్.. ఎన్నికల సమయం రాగానే రాజీనామాలు చేయించేందుకు అధికార పార్టీ నేతలు ఒత్తిడి తెచ్చారు. ఇలా రాజీనామా చేసిన వారినే, మళ్లీ అధికా రంలోకి వచ్చిన తర్వాత వలంటీర్లుగా గుర్తిస్తామని మభ్యపెట్టింది. ప్రభుత్వం నుంచి వేతనం ఇస్తూ.. పార్టీకి సేవలం దించాలనే తీరులో వీరి వ్యవహారం సాగింది. నియోజకవర్గ నేతల ఒత్తిడి, పెట్టిన ఇబ్బందుల కారణంగా జిల్లాలో 1,500 మంది బలవంతంగా రాజీనా మాలు చేశారు. ఇలా రాజీనామాలు చేసిన వీరికి ప్రభుత్వం వేతనం ఇవ్వ లేదు. నేతలు కొద్దిపాటి సొమ్ముతో సరిపెట్టారు. ఒక్కొక్క వలంటీరుకు ఐదు వేలు చొప్పున ఇచ్చి ప్రచారంలో వారి సేవలను వినియోగించుకు న్నారు. రాజీనామా చేయని వలంటీర్లకు మాత్రం ప్రభుత్వం గత నెలతోపాటు, ఈ నెల వేతనం ఇచ్చిం ది. పది వేలు లబ్ధి పొందారు. ముందు ముందు ప్రభుత్వం వారి సేవలు కొనసాగించనుంది. తెలుగుదేశం పార్టీ కూటమి మేనిఫెస్టోలో వలంటీర్లకు పది వేలు వేతనం ఇస్తామంటూ ప్రకటించింది. దీంతో వీరు పునరాలోచ నలో పడ్డారు. ఎంత ఒత్తిడి చేసినా సరే ఐదు వేల మంది వలంటీర్లు రాజీనామాకు ససేమిరా అన్నారు. ప్రభుత్వం మారితే రాజీనామా చేయని వలంటీర్లు మాత్రం యధావిధిగా కొనసాగుతారు. వారికి పది వేల గౌరవ వేతనం లభిస్తుంది. మరోవైపు ప్రభుత్వ పోత్సాహకాలు ఉంటాయి.

ప్రభుత్వం మారితే కష్టమే !

రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోతుందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. కూటమిలో జోష్ నెలకొంది. కూటమి అభ్యర్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలుపు తున్నారు. వైసీపీ అభ్యర్థుల శిబిరాలు వెలవెలబోతున్నాయి. అభ్యర్థులను కలిసే నేతలు కరువయ్యారు. అంతా ముఖం చాటేస్తున్నారు. ఎన్నికల రోజున కార్యకర్తలు కూడా పోలింగ్ స్టేషన్ల వద్ద కానరాలేదు. ప్రచారం నిర్వహించలేదు. అభ్యర్థులు వలంటీర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. వీరు లేకపోతే ఎన్నికలే లేవంటూ వైసీపీ అభ్యర్థులు వాఖ్యానిస్తున్నారంటే ఆ పార్టీకి కార్యకర్తల లోటు ఎంతగా ఉందో అర్థమవుతుంది. వైసీపీ కార్యకర్త లను వదిలేసి మమ్మల్ని బలి చేసిదంటూ వలంటీర్లు మదనపడుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కుమిలిపోతున్నారు. రెండు నెలలపాటు వలంటీర్ల సేవలను వినియోగించుకోని ప్రభుత్వం జూన్‌లో మళ్లీ వారిని తెరపైకి తేనుంది. రెండు నెలలపాటు పెన్షన్‌లు ఇవ్వడంలోనూ ప్రభుత్వం దొంగబుద్ధి చూపింది. ఇంటింటికి పెన్షన్ ఇవ్వకుండా వృద్ధులను వేధించింది. జూన్‌లో ఆ బాధ తొలగిపోయే అవకాశం ఉంది. రాజీనామా చేయని వలంటీర్లకు ఇప్పటికే వేతనం ఇస్తోంది. దీంతో జూన్ పెన్షన్‌లను అందుబాటులో వున్న వలంటీర్ల ద్వారా ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాజీనామా చేసిన వలంటీర్లను కుంగదీస్తుంది.

సర్టిఫికెట్లు ఇక్కట్లు

- ఎన్నికల విధుల్లో అధికారులు.. విద్యార్థుల అవస్థలు

ఏలూరు రూరల్, మే 20 : ఉన్నత విద్యను అభ్యసిం చేందుకు విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి రెవెన్యూ శాఖ ద్వారా జారీ కావాల్సిన ఈ పత్రాలు రాకపోవడంతో విద్యార్థుల్లో ఆందోళన ప్రారంభ మైంది. ఏలూరు జిల్లాలో దాదాపు అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారు. దీంతో విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాలు జారీ ఆలస్యమవుతోంది. వీటి కోసం వేలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయినా వెబ్‌సైట్‌లు ఓపెన్ కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ధ్రువీకరణ పత్రాలు అవసరం పెరిగింది. నూటికి 90 శాతం విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఆయా విద్యా సంస్థల్లో 80 శాతానికి పైబడి అడ్మిషన్లు పూర్తయ్యాయి. ఆయా కళాశాలల్లో చేరేందుకు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసరం. వీటి కోసం విద్యార్థులు మీ సేవ, సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్నారు. అధికారులంతా ఎన్నికల విధుల్లో ఉండటం వల్ల అవి పెండింగ్‌లో ఉన్నాయి. పోలింగ్ పూర్తయ్యి, వారం కావస్తోంది. దరఖాస్తులు తీసుకున్న వారు తహశీల్దార్ కార్యాలయాలకు వెళుతుంటే పూర్తి కాలేదనే సమాధానం వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌కు 13 రోజులు ఉంది. ఒక పక్క రోజులు గడుస్తున్నాయి. కళాశాలలో అడ్మిషన్లు వేగంగా అవుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై విద్య రెవెన్యూ శాఖల అధికారులు ఒక నిర్ణయం తీసుకోవాల్సి వుంది.

వాయుగండం

అల్పపీడనం హెచ్చరికలతో రైతుల ఆందోళన

- జిల్లాలో భారీ వర్షాలు.. చింతలపూడిలో అత్యధికం.. జీలుగుమిల్లిలో 75.2 మి.మీ

ఏలూరు సిటీ, మే 20 : బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం, వాయుగుండం హెచ్చరికలతో రైతు ల్లో ఆందోళన మొదలైంది. పగలు ఎండ తీవ్రత, ఉక్క బోత, సాయంత్రం మబ్బులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో వరి కోతలు పూర్తికాలేదు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు కోసిన పంటను దక్కించు కునేందుకు అవస్థలు పడుతున్నారు. కొందరు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయిస్తున్నారు. మరో పక్క సార్వా సాగుకు సన్నద్ధం అవుతుండటంతో భారీగా వర్షాలు కురిస్తే వరి నారుమళ్ల వేయటం కష్ట మని చెబుతున్నారు. సోమవారం జిల్లాలోని చింతల పూడి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. 22వ తేదీ నుంచి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇది 24 నాటికి మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి వాయుగుండంగా బలపడుతుందని పేర్కొం ది. ఆ తర్వాత మరింత బలపడే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మరోవైపు ఉపరితల ద్రోణి విస్తరించిన కారణంగా పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడ క్కడ తేలికపాటి వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు న్నాయి.

జీలుగుమిల్లిలో 75.2 మిల్లీమీటర్లు

గడచిన 24 గంటల్లో జీలుగుమిల్లిలో 75.2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లాలో సరాసరి వర్ష పాతం 5.4 మి.మీ. మండలాల వారీగా వర్షపాత వివరాలు.. మి.మీ.లలో.. జంగారెడ్డిగూడెం 32.8, బుట్టా యిగూడెం 12.2, నూజివీడు 8.4, ముసునూరు 8.2, కొయ్యలగూడెం 4.2, లింగపాలెం 2.2, పోలవరం 1, ఏలూరు 0.8, దెందులూరు, కామవరపుకోట మండలా ల్లో 0.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందని జిల్లా ప్రణాళిక శాఖ నివేదికలు చెబుతున్నాయి.

పగటి పూట గ్రీష్మతాపం

జిల్లాలో సోమవారం పగటి పూట 37 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉక్కపోతతో తీక్షణ ఎండ కారణంగా జనం ఇబ్బందులు పడ్డారు. సాయం త్రానికి మబ్బులతో కూడిన వాతావరణంతో చల్లబడిం ది. పలుచోట్ల స్వల్పంగా, కొన్నిచోట్ల పిడుగులతో కూడి న వర్షాలు, ఇంకొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూ డిన వర్షాలు కురుస్తున్నాయి. ఇలాంటి విభిన్న వాతావ రణం గతంలో ఎన్నడూ చూడలేదని చెబుతున్నారు.



ద్వారకా తిరుమల, బుట్టాయగూడెంలో..


• ఆకాశంలో హరివిల్లు

ద్వారకా తిరుమల/బుట్టాయగూడెం, మే 20 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఆకాశంలో ఏడు రంగుల ఇంద్ర ధనస్సు ఆవిష్కృ తమై.. చూపరులను కట్టి పడేసింది. ద్వారకా తిరుమల శ్రీవారి క్షేత్రంలో ఉదయం నుంచి భాను డు తన ప్రతాపాన్ని చూపగా సాయంత్రం వరుణు డు విజృంభించాడు. మేఘాలు దట్టంగా అలుము కుని ఒక్కసారిగా గంట పాటు వర్షం కురిసింది. ఆ తర్వాత ఆకాశంలో ఇంద్రధనస్సు కనిపించగా పలువురు దానిని తిలకించి పరవశించారు. బుట్టాయగూడెంలోను ఇదే దృశ్యం కనిపించింది. నల్లటి మేఘాలు ఆకాశాన్ని కమ్మివేశాయి. ఓ వైపు సన్నటి జల్లులు పడుతుంటే, మరోవైపు అర్ధ చంద్రా కారంలో ఇంద్ర ధనుస్సు ఏర్పడింది. వీటిని చూసిన ప్రజలు సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోయారు. పక్క పక్కనే ఏర్పడిన రెండు ఇంద్ర ధనుస్సును చూసి ప్రజలు వీటిని సెల్ ఫోన్‌లలో బంధించారు.

లూజు పెట్రో అమ్మకాలపై నిషేధం

రైతులకు కష్టాలు

ముదినేపల్లి/నూజివీడు టౌన్, మే 20: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకూడదనే ఉద్దేశంతో పోలీసు అధికారులు తీసుకు న్న నిర్ణయం ఇటు వాహనదారులకు, అటు రైతులకు ఇబ్బందిగా మారింది. సమస్యాత్మక ప్రాంతాలను దృష్టి లో పెట్టుకుని పెట్రోల్ ఉత్పత్తుల లూజు విక్రయాలపై (బాటిల్స్‌లో) పోలీస్ శాఖ నిషేధం విధించింది. రూరల్ ప్రాంతాల్లో వాహనాలు ఆగిపోతే బాటిల్లో పెట్రోల్ తీసు కువెళతారు. కాని, ఇప్పుడు బాటిల్స్‌లో పెట్రోల్ విక్రయా నికి బంకుల నిర్వాహకులు నిరాకరిస్తున్నారు. మరోవైపు వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్ప్రేయర్లు, ఉడ్ కటర్లకు అవసరమైన పెట్రోల్‌ను బాటిళ్ళు, క్యాన్‌లలో తీసుకువెళతారు. చేపలు, రొయ్యల చెరువుల వద్ద జనరేటర్ల వినియోగానికి ఆక్వా రైతులు ట్రాక్టర్లలో పెద్ద డబ్బాలు, ప్లాస్టిక్ టిన్నులలో ఒకేసారి వందల లీటర్ల డీజిల్‌ను కొనుగోలు చేస్తుంటారు. ముది నేపల్లి ప్రాంతంలోని తొమ్మిది పెట్రోల్ బంకుల్లో నిత్యం వాహనాలకు డీజిల్ అమ్మడంకంటే వేలాది ఎకరాలకు ఆక్వా రైతులు కొనుగోలు చేసే డీజిల్ పరిమాణం ఎక్కువ. వ్యవసాయ సీజన్‌లో దుక్కులు చేసేందుకు ట్రాక్టర్ల యజమానులు బైక్‌లపై ప్లాస్టిక్ టిన్నులతో డీజిల్ తీసుకెళతారు. ఎన్నడూ లేని విధంగా డబ్బాలు, బాటిల్స్‌లో డీజిల్, పెట్రోలు కొట్టవద్దని అధికారులు ఆదేశించటంతో ఈ విధమైన అమ్మకాలు నిలిచిపోయా యి. చేపలు, రొయ్యల చెరువులపై జనరేటర్లకు డీజిల్ ఎలా తీసుకెళ్లాలన్నది కొత్త సమస్య వచ్చి పడింది. విద్యుత్ సరఫరా నిలిచిపోతే చెరువుల్లో ఏరియేటర్లు ఆగి పోకుండా జనరేటర్ ఆన్ చేయాలి. డీజిల్ కూడా సిద్ధం గా ఉండాలి. బంకుల్లో డబ్బాల్లో డీజిల్ కొట్టకపోతే ఎలా అని ఆక్వా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమ స్యాత్మక ప్రాంతాలు కాని ప్రశాంత వాతావరణం ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ నిబంధనలను కఠినంగా అమలుపర్చటం వల్ల రైతులు, వాహనదారు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిబంధనలు సడ లించి చెరువుల వద్ద జనరేటర్లకు డీజిల్‌ను డబ్బాల్లో తీసుకెళ్లేందుకు ఆక్వా రైతులకు అనుమతి ఇవ్వాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చలసాని జగన్మోహనరావు కోరుతున్నారు.



రైతుల కోసం పెట్రోలు, డీజిల్ లూజ్ విక్రయాలు చేపట్టాలని పాలకొల్లు పెట్రోల్ బంకు వద్ద యజమానులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



సూర్యప్రభపై తిరువీధులకు తరలివెళ్తున్న శ్రీవారు, అమ్మవార్లు

సూర్య ప్రభ వాహనంపై శ్రీవారు

ద్వారకాతిరుమల, మే 20: సప్త అశ్వాలను అధిరోహించిన సూర్యభగవానుని వాహనంగా చేసుకుని.. తేజోవిరాజితుడైన చిన్న తిరుమలేశుడు సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో భక్తులను అనుగ్రహించారు. సూర్య ప్రభ వాహనంపై ఉభయదేవేరులతో శ్రీవారిని ఉంచి ప్రత్యేక అలంకరణ చేసి హారతులిచ్చారు. పిల్లనగ్రోవి ధరించి చిన్ని కృష్ణుని అలంకారంలో ఉన్న స్వామివారు చిరుమందహాసధారియై తన ఉత్సవ వైభవాన్ని వీక్షించే భక్తులకు అభయ హస్తంతో వరాలు కురిపిస్తున్నట్లుగా కనువిందు చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, అర్చకుల మంత్రాల నడుమ ఉభయ దేవేరులతో చినవెంకన్న క్షేత్రపురవీధుల్లో భక్తులను అనుగ్రహించారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

- ఉదయం ఏడు గంటలకు హనుమద్వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం
- రాత్రి ఏడు గంటలకు ఎదుర్కోలు ఉత్సవం
- రాత్రి 8.30 గంటలకు వెండి శేషవాహనంపై తిరువీధిసేవ

యోగశ్రీనివాసునిగా..



యోగశ్రీనివాసుని అలంకారంలో చినవెంకన్న భక్తజనులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. స్వర్ణాభరణాలు ధరించి, పుష్పాలంకరణతో యోగ ముద్రలో కూర్చుని ఉన్న శ్రీవారిని దర్శించిన భక్తులు పరవశించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిత్యం జరుగుతున్న అలంకా రోత్సవాలు సైతం భక్తులను అలరిస్తున్నారు. ఈక్రమంలో వల్మీకంలో ఉన్న యోగ శ్రీనివాసుని దర్శనం చూపురులకు కనువిందైంది.



పద్మావతి కల్యాణం భరత నాట్యప్రదర్శన

అలరించిన భరతనాట్య ప్రదర్శన

ద్వారకాతిరుమల, మే20: శ్రీహరి కళాతోరణ వేదికపై సోమవారం సాయంత్రం చిన్నారులు నిర్వహించిన కూచిపూడి భరత నాట్య ప్రదర్శన చూపరులను అలరించింది. స్వామివారి వైశాఖ మాస దివ్యబ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తణుకుకు చెందిన పద్మజ నృత్య కళా నికేతన్ వారిచే చిన్నారులు ప్రదర్శించిన పద్మావతి కల్యాణం రూపకం చూపరులను ఆకట్టుకుంది. అలాగే అయిగిరి నందిని.. నందిత మేదిని.. మహిషాసుర మర్దిని స్తోత్రంకు జరిపిన కూచిపూడి నృత్యప్రదర్శన అలరించాయి.



విద్యుద్దీపాలంకరణలో శ్రీవారి ఆలయం

ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో అడ్మిషన్లు

ఏలూరు రూరల్, మే 20: ప్రభుత్వ ఐటీఐ, 14 ప్రైవేట్ ఐటీఐలకు 2024-25 విద్యా సంవత్సరానికి వంద శాతం అడ్మిషన్లకు చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ టి.రజిత తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఒకేషనల్ గైడెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. 8, 10వ తరగతి పాసై లేదా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఐటీఐ కోర్సుల వివరాలను కరపత్రాల ద్వారా జిల్లాలోని ప్రతి సచివాలయంలో అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ప్రభుత్వ ఐటీఐలో 876 సీట్లు, ప్రైవేట్ ఐటీఐలో 1,672 సీట్లు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి మధుభూషణ్‌రావు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 15 నుంచి రైతు కూలి సంఘం మహాసభలు

ఏలూరు టూ టౌన్, మే 20: రైతు కూలి సంఘం రాష్ట్ర మహాసభలు జూన్ 15, 16, 17 తేదీల్లో ఏలూరులో నిర్వహించనున్నట్లు రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రిఝాన్సీ సీబీటీయూ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాటాడుతూ 15న ప్రారంభ సభతో పాటు నగరంలో ప్రదర్శనలు, బహిరంగ సభలు జరుగుతాయన్నారు. 16న రైతుల సమస్యల పై రైతు, ప్రజాతంత్ర, మేధవుల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. 17న సంస్థ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జిల్లా కార్యదర్శి భాష, అడ్వొకేట్ పీవీ.శాస్త్రీ, డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు బండి వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఏపీఈఏపీ సెట్ పరీక్ష ప్రశాంతం

భీమవరం ఎడ్యుకేషన్, మే 20 : ఏపీఈఏపీ సెట్ ఇంజనీరింగ్ పరీక్ష విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కేంద్రంలో సోమవారం 200 విద్యార్థులకు 193 మంది, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో 300కి 295 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 350 మందికి 338 మంది పరీక్ష రాశారు. నర్సాపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 312 మందికి 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

పది తర్వాత ఇంజనీరింగ్

- ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు ఈ నెల 25 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జూలై ఒకటి నుంచి పరిశీలన

ఉన్నత సాంకేతిక విద్య పొందాలనుకునే విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ ఒక వరం. పదో తరగతి పాస్ అయితే చాలు ఈ విద్యా సంస్థలో ప్రవేశం పొందితే ఇంజనీరింగ్ పట్టాతోనే వచ్చేలా రూపకల్పన చేశారు. ఆరేళ్లపాటు ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యను రెసిడెన్షియల్ విధానంలో బోధిస్తుండగా తొలి రెండేళ్ల విద్యను పీయూసీగా, అనంతరం నాలుగేళ్ల విద్యను ఇంజనీరింగ్‌గా పరిగణిస్తారు.



నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ప్రవేశ ద్వారం

నూజివీడు టౌన్, మే 20: రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఈ నెల 8వ తేదీ నుంచి చేపట్టారు. ఆర్జీయూకేటీలో గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో 2008లో ఉమ్మడి రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యను రెసిడెన్షియల్ విధానంలో బోధిస్తుండగా తొలి రెండేళ్ల విద్యను పీయూసీగా, అనంతరం నాలుగేళ్ల విద్యను ఇంజనీరింగ్‌గా పరిగణిస్తారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లు ఇస్తుండగా, ఈ నెల 8 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ నిర్వహిస్తున్నట్లు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ) శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌ల్లోని నాలుగు వేల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సీట్లకు మరో 400 సూపర్ న్యూమరరీ ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సీట్లకు అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నారు. మరో నాలుగు రోజుల్లో ఈ అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుండగా, 12 రోజులుగా 35 వేల దరఖాస్తులు దాఖలైనట్లు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. ప్రత్యేక కేటగిరిల్లోని విద్యార్థులకు జూలై ఒకటో తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభిస్తుండగా, సాధారణ విద్యార్థులకు జూలై 22 నుంచి వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జూలై 22న నూజివీడు క్యాంపస్ విద్యార్థులకు, ఆర్కేవ్యాలీ విద్యార్థులకు, 24న ఒంగోలు క్యాంపస్ విద్యార్థులకు ఆర్కేవ్యాలీలో, 26న శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు శ్రీకాకుళంలోని ఏచ్చర్ల క్యాంపస్‌లోనూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

రిజర్వేషన్ ఇలా.

ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్‌లో ప్రవేశానికి రిజర్వేషన్ విధానాన్ని యథావిధిగా కొనసాగిస్తున్నారు. మొత్తం సీట్లలో ఎస్సీలకు-15 శాతం, ఎస్టీలకు-6 శాతం, బీసీ (ఏ)-7 శాతం, బీసీ (బీ)-10 శాతం, బీసీ (సీ) -1 శాతం, బీసీ (డి) -7 శాతం, బీసీ (ఈ) -4 శాతం, ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి (వీహెచ్) - 5 శాతం, సీఏపీ -2 శాతం, ఎన్‌సీసీ -1, స్పోర్ట్స్ - 0.5, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఐదు శాతం వంతున రిజర్వేషన్లు అమల్లో ఉంటాయి.

సూపర్‌మెరిట్ అయితేనే అడ్మిషన్

ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలలో అడ్మిషన్లు పొందాలంటే సూపర్‌మెరిట్ అయితేనే అడ్మిషన్ సాధ్యమనే పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో దాదాపు 82 శాతం మంది విద్యార్థులు పాస్ కాగా, అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు అనేక మంది ఉన్నారు. 600 మార్కులకు గాను 599 వరకు మార్కులు సాధించడంతో ఈసారి విద్యార్థులు సూపర్‌మెరిట్ అయితేనే అడ్మిషన్లు పొందే అవకాశం ఉంది. గత విద్యాసంవత్సరంలో ఏపీఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో 62 శాతం మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వగా, ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లు పొందిన వారి కటాఫ్ మార్కులు ఈ విధంగా ఉన్నాయి. జనరల్ కేటగిరి, బీసీ (ఏ), బీసీ (డి), ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల కటాఫ్ 582 ఉండగా, బీసీ (బి) విద్యార్థుల కటాఫ్ 581, బీసీ (సీ)లో 561, బీసీ (ఈ)లో 576, ఎస్సీలో 573, ఎస్టీ విద్యార్థులకు 560 మార్కులుగా కటాఫ్ ఉంది. అయితే ఈసారి ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్‌లు పొందాలంటే 590 మార్కులకు పైబడి, మార్కులు సాధించిన విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు దక్కే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

ఫీజులు ఇలా..

ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లు పొందే విద్యార్థులు పీయూసీలో ఏడాదికి రూ.45 వేలు, ఇంజనీరింగ్‌లో రూ.50 వేలు ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత ఉన్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంది. మెస్ చార్జీల రూపంలో ప్రతి విద్యార్థి నెలకు రూ.3 వేల వరకు చెల్లించాలి. వసతి దీవెన ద్వారా నిధులు మంజూరైతే ఆ మొత్తం పోను మిగిలిన మొత్తాన్ని క్యాంపస్‌కు చెల్లించాలి. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు కింద రూ.3 లక్షలతోపాటు, మెస్ చార్జీలు రూ.3 వేలు చెల్లించాలి.

ఉత్తమ నాటికగా ‘మలి సంధ్య’



ముగిసిన నాటిక పోటీలు

ఉత్తమ నాటిక ‘మలి సంధ్య’ కళాకారులకు జ్ఞాపిక అందజేస్తున్న కొంతేరు యూత్ క్లబ్ నాటక పరిషత్ కార్యవర్గ సభ్యులు

యలమంచిలి, మే 20: కొంతేరు యూత్ క్లబ్ నాటక పరిషత్ 42వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అఖిల భారత స్థాయి నాటికల పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ నాటిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా శ్రీషిర్డిసాయి కల్చరల్ క్రియేషన్స్ అనకాపల్లి వారి 'మలిసంధ్య', ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా ఆరాధనా ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి 'క్షేత్రం', తృతీయ ఉత్తమ ప్రదర్శనగా శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ గుడివాడ వారి 'మళ్లీ కలిసి జీవిద్దాం' ఎంపికైనట్లు పరిషత్ అధ్యక్షుడు అంబటి మురళీకృష్ణ తెలిపారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఉన్నమట్ల కబర్ధి, సీహెచ్ సత్యనారాయణమూర్తి ఉత్తమ ప్రదర్శనలు, ఉత్తమ దర్శక, రచయిత, నటులకు జ్ఞాపిక, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కబర్ధి మాట్లాడుతూ నాటికలు సమాజ చైతన్యానికి ప్రతీకలు అని పేర్కొన్నారు. కొంతేరు యూత్‌క్లబ్ నాటక పరిషత్ 42 సంవత్సరాలుగా నాటికల పోటీలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్‌రాజు, పరిషత్ కార్య దర్శి గంటా ముత్యాలరావు, ఉపాధ్యక్షులు బోణం రవిబాబు, జక్కంశెట్టి సుబ్రహ్మణ్యం, కోశాధికారి అంబటి నవీన్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.



‘రైతే రాజు’లోని ఓ సన్నివేశం

అలరించిన ‘రాత’, ‘నాలోన నీవే’

భీమవరం అర్బన్: కళారంజని నాటక అకాడమి ఆ ధ్వర్యంలో భీమవరంలోని శ్రీసోమేశ్వర, జనార్ధన స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో మూడో రోజు సోమవారం రాత్రి రెండు నాటికలు ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన టౌన్ హల్ అధ్యక్షులు మెంటే పార్థసారధి మాట్లాడుతూ కనుమరుగవుతున్న కళలను కళాకారులను ప్రోత్సహించడానికి కళారంజని వంటి నాటక పరిషత్‌లు చేస్తున్న కృషి ఎన్నలేదన్నారు. అనంతరం వెలగలేరుకు చెందిన ప్రముఖ కళాకారుడు శ్రీనివాసరావుకు కళారంజని యువకళాతేజం పురస్కారాన్ని, తణుకు పట్టణానికి చెందిన నాట్య కళాకారిని కుమారి రావూరి యోగాంబికకు నాట్య వసంత బిరుదును, మహానటి సావిత్రి పురస్కారాన్ని గుంటూరుకు చెందిన కళాకారిని కె.సరితకు ప్రదానం చేశారు. అనంతరం ప్రదర్శించిన నాటికలు ఆహుతులను కళా ప్రియులను అలరించాయి. నాటక పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు జవ్వాది దశరధి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నల్లం వెంకట కృష్ణ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంటే పూర్ణ చంద్రరావు, మల్లుల సీతారామ ప్రసాద్, గుండా రామకృష్ణ, బోండా రాంబాబు, తదితరులు అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు. 'రాత' నాటిక ద్వారా కష్ట సుఖాలలో మనిషి ప్రవర్తనను, భార్య భర్త, అత్తకోడళ్ల ఎలా ఉంటే బావుంటుందో తెలియజేసిన శ్రీకరణ సురేష్ మెమోరియల్ గుంటూరి వారి 'నాలోన నీవే' నాటికల ద్వారా చక్కగా వివరించారు. ఆయా నాటికలకు రచన దర్శకత్వం శ్రీనివాసరావు, రామకృష్ణ, పాత్రధారులుగా సురభి వాగ్దేవి, శ్రీనివాసరావు, సురభి రఘు, పవన్ కళ్యాణ్, శివప్రసాద్, కరణ సరిత, ఉమామహేశ్వరరావు, బొమ్మిడి రామకృష్ణ, రాయుడు నటించారు.



నాట్యవసంత బిరుదు సత్కారం అందుకుంటున్న కళాకారిని యోగాంబిక

ఆకట్టుకున్న నాటికలు

తాడేపల్లిగూడెం రూరల్ : భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో, తాడేపల్లిగూడెం బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ నృత్య, నాటక పోటీలలో మూడో రోజు సోమవారం సాంఘీక నాటికలు అలరించాయి. హైదరాబాద్ కళాంజలి వారు ప్రదర్శించిన రైతే రాజు ఆహుతులను ఆకట్టుకుంది. అదే విధంగా కొలకులూరు సాయి ఆర్ట్స్ ప్రదర్శించిన కౌసల్యా సుప్రజా రామ నాటిక అలరించింది. ఈ నాటికలను బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల రామారావు పర్యవేక్షించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే క్రిమినల్ కేసులు

ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్




దాచరం ఇసుక ర్యాంప్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు

వేలేరుపాడు, కుక్కునూరు, మే 20: ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్, ఎస్పీ మేరీ ప్రశాంతి హెచ్చరించారు. వేలేరుపాడు మండలం రుద్రంకోట వద్ద ఇసుక రీచ్‌ను అధికారులతో సోమవారం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్‌లలోనే ఇసుక మైనింగ్ చేయాలని అనుమతి లేని రీచ్‌లలో తవ్వకాలు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. ఇలా చేస్తే వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేయాలని పోలీస్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. కుక్కునూరు మండలంలోని దాచారం, వింజరం, ఇబ్రహీంపేట ఇసుకరీచ్‌లను ఇసుక అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ఇసుక ర్యాంప్‌లను జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో ప్రతి ఇసుక రీచ్ వద్ద నిరంతరం సిబ్బందితో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తామని రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. స్థానికులతో మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలపై నిఘా పెట్టామని అయినప్పటికి ఎక్కడైన తవ్వకాలు, రవాణ జరిగితే వెంటనే రెవెన్యూ, పోలీస్, గ్రామ వీఆర్వోలకు సమాచారం అందించాలన్నారు. అలా సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కాగా ఇబ్రహీం పేటలో భారీగా నిల్వ చేసిన ఇసుకను పరిశీలించారు. నిల్వ ఉన్న ఇసుక ఎన్ని యూనిట్లు ఉందో కొలతలు వేసి రిపోర్టు అందించాలన్నారు. అలాగే పోలీస్ సిబ్బందిని కూడా నియమించి ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కలెక్టర్ వెంట ఎస్పీ మేరీ ప్రశాంతి, జేసీ లావణ్యవేణి, ఐటీడీఏ పీఓ సూర్యతేజ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఆర్‌డీఓ కె.హద్దయ్య, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, గనుల శాఖ డీడీ రవికుమార్, భూగర్భజల శాఖ డీడీ విజయ్‌కుమార్, రెవెన్యూ పోలీసు వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందిస్తాం : కలెక్టర్ సుమిత్

నరసాపురం రూరల్, మే 20: ఓఎన్‌జీసీ పైప్‌లైన్ పనులు వివాదం సోమవారంతో ఒక కొలిక్కి వచ్చినట్లయింది. వైఎస్‌పాలెం, సీతారాంపురం, రుస్తుంబాదా గ్రామాల వద్ద పనులు చేపట్టేందుకు ససేమేరా అనడంతో వైఎస్ పాలెంలో మూడు రోజులుగా పనుల వద్ద రైతులు ఆందోళనలు, సమావేశాలు నిర్వహిస్తునే ఉన్నారు. చివరికి సమస్యను కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీకి వివరించారు. దీంతో సోమవారం ఓఎన్‌జీసీ అధికారులు, రైతులతో కలెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మీకు అండగా ఉంటా, నష్టపోతున్న రైతులకు పరిహారం అందిస్తామని కలెక్టర్ చెప్పగా, దీనికి రైతులు సానుకూలంగా స్పందించినట్లు తెలియవచ్చింది. పైప్‌లైన్ల వల్ల తమ భూములను నష్టపోతున్నామని, తగిన పరిహారంతో పాటు గ్రామాలను అభివృద్ధి చేయాలని కలెక్టర్‌కు రైతులు విన్నవించారు. దీనికి స్పందించిన కలెక్టర్ పైప్‌లైన్ వెళ్లే మార్గంలో సర్వే చేయించి ఎవరైతే భూములు నష్టపోతారో వారందరికీ నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని కలెక్టర్ చెప్పినట్లు రైతులు తెలిపారు.



రైతులతో చర్చిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ

జాతీయ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ అంపైర్‌గా నాగేంద్ర



ఏలూరు స్పోర్ట్స్, మే 20: పూణేలో ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు జాతీయ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ క్రికెట్ పోటీలకు అంపైర్‌గా ఏలూరుకు చెందిన రాజపుట్ నాగేంద్రసింగ్ వ్యవహరించనున్నట్లు ముంబై, మహారాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ భగవాన్ తల్వారే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ బెంగాల్, బరోడా, మధ్యప్రదేశ్, బీహార్, పాండిచ్చేరి, పాస్టటీమ్, మహారాష్ట్రంలో పోటీల్లో పాల్గొంటున్నాయి. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు అంపైర్‌గా ఎంపికైన నాగేంద్రసింగ్‌ను మండల విద్యాశాఖ అధికారి, సహచర ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. మంగళవారం సింగ్ పూణె బయల్దేరి వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

కరాటే పోటీలలో గోల్డ్ మెడల్స్



గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

నిడమర్రు మే 20 : గోవాలో జరిగిన ఇంటర్‌నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో కొల్లేరు తీరప్రాంత ఆణిముత్యాలు మెరిసాయి. లైఫ్ కరాటే ఇండియా చీఫ్ కోచ్ కల్యాణ్ సుందరం తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 19న గోవాలోని మనోహర్ పారికర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన యూఎస్‌కేఐ 369 నిర్వహించిన ఇంటర్‌నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో భువ్వనపల్లి గ్రామానికి చెందిన పి.గౌతమ్, కె.దత్తాత్రేయ బంగారు, కాంస్య పతాకాలు సాధించారు. కలర్ బెల్ట్ 16సంవత్సరాల విభాగంలో పల్లి గౌతమ్ కూటీ ఫైటింగ్‌లో బంగారు పతకం, కటా వ్యక్తిగత ప్రదర్శన విభాగంలో కాంస్య పతకం సాధించారు. అలాగే కలర్ బెల్ట్ 12సంవత్సరాల విభాగంలో కె.దత్తాత్రేయ కూటీ ఫైటింగ్‌లో బంగారం, కటా వ్యక్తిగత ప్రదర్శన విభాగంలో కాంస్య పతకం పాధించారని కల్యాణ్ సుందరం తెలిపారు. వీరికి భువ్వనపల్లి గ్రామానికి చెందిన బేతు దుర్గా సూర్యప్రకాష్ కోచ్‌గా వ్యవహరించారు. ప్రముఖ సినీ హీరో సుమన్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతి ప్రదానం చేశారని వారు తెలిపారు.

‘పరిశోధనలు దేశానికి వెన్నుముకలా నిలుస్తాయి’



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్యులు

తాడేపల్లిగూడెం అర్బన్, మే 20: విభిన్న పరిశోధనలు దేశ అభ్యున్నతికి వెన్నుముకలా నిలుస్తాయని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి అన్నారు. సంస్థలోని బయోటెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం అధీనం లోని సెర్బ్ సహకారంతో ప్రాసెస్ మోడలింగ్ సిమ్యులేషన్ అండ్ ఆప్టిమైజేషన్ ఇన్ బయోలాజికల్ సిస్టమ్స్ ఏ హాండ్స్ ఆన్ ట్రైనింగ్ అప్రోచ్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా దినేష్‌శంకర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్‌కే శాస్త్రి మాట్లాడుతూ ఔషదాలు, బయో ఇంధనాలు, ఇతర బయోటెక్నాలజీ ఉత్పత్తుల నాణ్యత, దిగుబడులను పెంచేందుకు ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(చెన్నై)ఎన్విరాన్మెంటల్ సైన్స్ ల్యాబ్ హెడ్ అండ్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ పి.షణ్ముగం మాట్లాడుతూ తోళ్ల పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాల వాటర్‌తో బయోగ్యాస్‌ని ఎలా తయారు చేయాలి, బయోగ్యాస్ ఉత్పత్తికి ఎటువంటి బయో రియాక్టర్లను వాడాలి తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో బయో టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సుదర్శన దీప, కార్యక్రమ ఆర్గనైజర్ డాక్టర్ రాజేశ్వరరెడ్డి, ఆచార్యులు డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ బాబూరావు, డాక్టర్ కార్తీకేయశర్మ, డాక్టర్ యువరాజు, డాక్టర్ భరణిదరన్, డాక్టర్ సుభాని, డాక్టర్ తలారి రేష్మ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తాడేపల్లిగూడెం రూరల్, మే 20: పెదతాడేపల్లి వద్ద సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటారు సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. కొబ్బరితోటకు చెందిన రామి శెట్టి పాపారావు (55) బిల్డింగ్ మెటీరియల్స్ సప్లయ్ చేస్తుంటారు. అయితే ఉదయం ఆ పనిమీద వెల్లమిల్లి వెళ్లి తిరిగి వస్తుండగా భారతీయ విద్యా భవన్స్ సమీపంలో మోటారు సైకిల్ అదుపుతప్పి పడిపోవడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సురేష్ తెలిపారు.

కట్నం కోసం భార్యపై కర్రతో దాడి

పోలవరం, మే 20 : కట్నం డబ్బు కోసం భార్యపై కర్రతో దాడి చేసి గాయపరిచిన సంఘటన పోలవరంలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలవరం గ్రామానికి చెందిన మేడూరి సౌజన్య తన పెళ్లిలో తల్లిదండ్రులు ఇచ్చిన కట్నం డబ్బులు తనకివ్వమని భర్త మేడూరి రాంప్రసాద్ వేధించాడని, నిరాకరించడంతో కర్రతో తలపై కొట్టి గాయపరిచినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బీచ్‌లో త్రుటిలో తప్పిన ప్రమాదం

మొగల్తూరు, మే20 : సముద్రస్నానికి వచ్చిన ఒక యువకుడు తృటిలో పెనుప్రమాదం నుంచి బయట పడ్డాడు. పెనుగొండకు చెందిన 10 మంది యువకులు నరసాపురం పట్టణంలో క్యాటరింగ్ పని నిమిత్తం వచ్చారు. అక్కడ పని ముగించుకున్న అనంతరం పేరుపాలెం బీచ్‌కు వచ్చిన వీరులో కొందరు సముద్ర స్నానికి దిగారు. వీరిలో దొంగ గౌతమ్ కుమార్ అనే యువకుడు అలల తాకిడికి సముద్రంలో కొట్టుకు పోతుండగా గమనించిన అతని స్నేహితులు, స్థానికులు గుర్తించి ఒడ్డుకు తీసుకువచ్చి సపరియలు చేశారు. అక్కడ నుంచి 108 వాహనంలో నరసాపురం ఆసుపత్రికి తీసుకువెళ్లగా అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు



ఏలూరులో కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

జిల్లాలో కొనసాగుతున్న పోలీసు తనిఖీలు

ఏలూరు క్రైం, మే 20: సార్వత్రిక ఎన్నికల అనంతరం శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా జిల్లావ్యాప్తంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్పీ డీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రివేళ ముమ్మర గస్తీ నిర్వహిస్తున్నారు. మరోవైపు రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారి, రాష్ట్రీయ రహదారిలో వాహన డ్రైవర్లకు ఫేష్‌వాష్ నిర్వహిస్తున్నారు. ప్రధాన నగరాల్లో పోలీసు గస్తీ నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్నారు. లాడ్జీలను కూడా తనిఖీ చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడానికి పోలీస్ పికెట్లను, ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఎంపీ, అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోలింగ్ అనంతరం ఈవీఎంలను ఏలూరు సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచిన నేపథ్యంలో అక్కడ మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ కాలేజీ చుట్టు పక్కలకు ఎవరూ రాకూడాదని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నేర నియంత్రణకు ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నారు.

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



పాఠ్యాంశాలు బోధిస్తున్న ఉపాధ్యాయులు

ఏలూరు రూరల్, మే 20: పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి ప్రారంభమవుతున్నాయి. 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు విద్యాసంవత్సరం వృధాకాకుండా వారికి ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. మాదేపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మార్చిలో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షల్లో పాసైన విద్యార్థులకు కూడా ఇంటర్మీడియట్‌లో చేరే అవకాశం ఉందని, మార్చి ఫలితాలు వచ్చిన వెంటనే ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించి, ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేస్తున్నట్లు పువ్వల అంజనేయులు తెలిపారు.

అనిల్ కుటుంబానికి జూనియర్ ఎన్టీఆర్ సాయం



చెక్కును అందిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

చింతలపూడి, మే 20: పట్టణంలోని నందమూరి నగర్ కాలనీకి చెందిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సభ్యుడు చాగంటి అనిల్ కుటుంబానికి జూనియర్ ఎన్టీఆర్ నగదు సాయం అందజేశారు. రూ.25 వేల చెక్కును స్థానిక తారక్ ఫ్యాన్స్ అధ్యక్షుడు, టీడీపీ నాయకులు తాళ్ళూరి చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు సోమవారం అందజేశారు. జూనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని చాగంటి అనిల్ గత ఏడాది రెండు కిడ్నీలు పాడై మృతిచెందాడని, ఆ కుటుంబానికి పాపనో, బాబునో చదివించే బాధ్యతను తాము తీసుకున్నామని, ఈ విషయాన్ని తెలుసుకున్న జూనియర్ ఎన్టీఆర్ రూ.25వేలు ఆర్థిక సహాయం చెక్కును పంపించారని తెలిపారు. అంతకు ముందు రత్నాథియేటర్ వద్ద ఎన్టీఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేసి ర్యాలీ జరిపారు.

హెచ్‌ఐవీ బాధితులకు సంఘీభావం



ఏరియా ఆసుపత్రిలో కొవ్వొత్తుల ర్యాలీ

చింతలపూడి, మే 20: స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణలో మదర్ థెరిస్సా విగ్రహం వద్ద మానవత ఐసీటీసీ సెంటర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ఆదివారం రాత్రి నిర్వహించారు. కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ హెచ్‌ఐవి బాధితులకు మానసిక ధైర్యం కల్పిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రదర్శనలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, మానవత సభ్యులు సత్యనారాయణ, అప్పారావు, డాక్టర్ సురేంద్ర, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ కృష్ణకిషోర్

లింగపాలెం, మే 20: వాతావరణంలో మార్పులతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కృష్ణకిషోర్ అన్నారు. అన్నపనేనివారిగూడెం పంచాయతీ గొత్తిపాడులో డాక్టర్ కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లలో మురుగు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మురుగు నిల్వ ఉంటే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ప్రబలే అవకాశం ఉందన్నారు. వైద్య సిబ్బంది ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించి ఆరోగ్య పరిస్థితులపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో మురుగు నిల్వకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మల్లిక, ప్రియదర్శిని, చంద్రశేఖర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెరుగుతుంది

పెదపాడు, మే 20: పచ్చిరొట్ట ఎరువులతో నేల సారవంతమవుతుందని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు. వట్లూరు రైతు భరోసా కేంద్రంలో 50 శాతం సబ్సిడీపై జీలుగ, పిల్లిపెసర విత్తనాలను రైతులకు సోమవారం అందజేశారు. హబీబ్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వై.సుబ్బారావు, ఏవో వి.ప్రదీప్‌కుమార్, ఆర్బీకే సిబ్బంది వెంకన్న, స్వాతి, సత్యవతి, రైతులు పాల్గొన్నారు.

● లింగపాలెం: పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెరుగుతుందని, పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు పశువుల ఎరువులతో పాటు పచ్చిరొట్ట ఎరువులను వాడాలని మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ సూచించారు. పంట దిగుబడి పెరగడానికి పచ్చిరొట్ట పైర్ల విత్తనాలను 50 శాతం రాయితీతో సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్ని రైతుభరోసా కేంద్రాల్లో జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట పైర్ల ద్వారా భూమికి పోషకాలు అందుతాయని, భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తమ గ్రామాల్లోని ఆర్బీకేల ద్వారా వీటిని కొనుగోలు చేయవచ్చని అన్నారు.

శివాలయాల్లో విశేష పూజలు

ఏలూరు కార్పొరేషన్, మే 20: కార్తీక శుద్ధ ద్వాదశి సోమవారం నగరంలోని శివాలయాల్లో భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చన, బిళ్వార్చన నిర్వహించారు. శివ పురాణాలను పఠించారు. శివనగర్‌లోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి, బావిశెట్టివారిపేటలోని కాశీ విశ్వేశ్వరాలయం, సత్యనారాయణపేట కాలువ గట్టు వద్ద రేవు లింగేశ్వరస్వామి, మార్కండేయస్వామి, నగరేశ్వరస్వామి, ప్రతాప కాశీ విశ్వేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాల వద్ద భక్తులు విశేష పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరునికి పాలభిషేకం చేశారు.

నేటి నుంచి కల్యాణ మహోత్సవాలు

ఏలూరు కార్పొరేషన్, మే 20: స్థానిక పడమరవీధిలోని పాత గంగానమ్మ గుడి సమీపంలో ఆళహ శింగరప్ప సామి (లక్ష్మీ నృసింహస్వామి) ఆలయం వద్ద మంగళవారం నుంచి 24 వరకు కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలియజేసింది. ఉత్సవ రోజుల్లో ఉదయం, సాయంత్రం, రాత్రివేళల్లో విశేష పూజలు జరుగుతాయన్నారు. 22న అభిషేకం, సుదర్శన నరసింహ హోమం, సాయంత్రం కల్యాణోత్సవం, 24న ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

అంతర పంట అధిక ఆదాయం

● సాగు నీటి సమస్య అధిగమించేందుకు ప్రత్యామ్నాయం ● రైతులకు లాభసాటి



కొబ్బరిలో అంతర పంటగా సాగుచేస్తున్న కోకో, అరటి

దెందులూరు, మే 20: ఎండ తీవ్రత, అడుగంటిన భూగర్భ జలాలు, కృష్ణా, గోదావరి కాల్వల ద్వారా సరిపడ సాగు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మెట్టప్రాంతాల్లో బోర్లపై వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవడానికి రైతులు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారు. పెరిగిన పెట్టుబడులతో వ్యవసాయం భారమైంది. దీనితో రైతులు అంతర పంటలపై దృష్టి సారించి ఆదాయ మార్గం మెరుగుపరుచుకుంటున్నారు. వాణిజ్య పంటల్లో అంతర పంటలుగా కూరగాయలు, పూల సాగు చేపట్టి రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. వాణిజ్య పంటల రైతులు మార్కెట్‌లో ఫలసాయం అందే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో పంటలను కోల్పోవడం, గిట్టుబాటు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో అంతర పంటలు ఆర్థికంగా ఆదుకుంటున్నాయి.

అంతర పంటల సాగుతో ప్రధాన పంటకు పెట్టుబడి కోసం అప్పులు కోసం వెళ్లాల్సిన పనిలేకుండా అంతర పంటలు ఆదాయాన్నిస్తున్నాయి. నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను రైతులు ఎంపిక చేసుకుని అంతర పంటలు వేస్తున్నారు. దెందులూరు నియోజకవర్గంలో 3,800 ఎకరాల్లో అంతర పంటలు సాగు చేస్తున్నారు. అధికంగా గోపన్నపాలెం, వంగూరు, జగన్నాథపురం, చల్లచింతలపూడి, మేదినరావుపాలెం, రామారావుగూడెం, విజయరాయి, బాపిరాజుగూడెం, వేగివాడ, శ్రీరామరం, పెదవేగి గ్రామాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. వాణిజ్య పంటలైన అరటి, కోకో, కంద, పసుపు, జామ, బెండ. బంతి, మిరప, ఆకుకూరలు, వంగ, కాకర, వంటి పంటలతో పాటు పూల సాగును అంతర పంటలుగా సాగు చేస్తున్నారు.

అంతర పంటలతో తెగుళ్ల నివారణ

అంతర పంటలతో భూములకు, రైతులకు ఎంతో మేలని మండల వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. అంతర పంటలతో తెగుళ్ల వ్యాప్తి తక్కువగా ఉంటుందన్నారు. పూల సాగుతో మిత్ర పురుగులు క్రిమికీటకాలను ఆహారంగా తీసుకుంటాయని చెప్పారు. దీనికి తోడు పంట మార్పిడి వలన భూమికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఈ పంటల నుంచి వచ్చే పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందన్నారు.

సబ్సిడీపై డ్రిప్ అందజేయాలి



ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటాయి. సాగునీటి ఇబ్బంది అధిగమించడానికి రైతులు అంతర పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు అంతర పంటలకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందించాలి. దీనితో రైతులు 95 శాతం నష్ట నివారణతో ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

యలమర్తి హేమ శ్రీనివాస్, పెరుగుగూడెం







ఏలూరులో విద్యార్థులకు నీతికథలు చెబుతున్న టీచర్, పెదవేగిలో విద్యార్థుల చిత్రలేఖనం, లింగపాలెంలో శిక్షణ తరగతుల్లో విద్యార్థులు

విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు

ఏలూరు టూటౌన్, మే 20: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో నీతి కథలు చదివించి కథలోని నీతిని వివరించారు. కిచెన్‌లో ఉండే పప్పు ధాన్యాలపై చిన్నారులకు అవగాహన కలిగించారు. మాటల గారడి, నాపేరులో ఇంకొక పేరు అంశంపై సరదా ఆటలు ఆడించారు. రిసోర్స్ పర్సన్ కల్యాణి విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. నళిని దేశభక్తి పాటలు, అన్నమాచార్య కీర్తనలు, దేవుని పాటలపై శిక్షణ ఇచ్చారు. ముందుగా శ్రీవల్లి విద్యార్థులచే దేవుని ప్రార్థన గీతాలతో ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ నారాయణరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ సందీప్‌కుమార్, ఎండీ అస్లాంభాష, పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం అందించటమే లక్ష్యంగా హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ వేసవి వినోద శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా అధ్యక్షురాలు హైమావతి, చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలిపారు. బాలల గ్రంథాలయం, వంగాయిగూడెం మున్సిపల్ స్కూల్, శనివారపుపేట జింగిల్‌బెల్ స్కూల్, గన్‌బజార్ అంగన్వాడీ కేంద్రాల్లో విజ్ఞాన శిబిరాలు నిర్వహించారు. ఆటలు, పాటలు, డ్యాన్స్, చిత్రలేఖనం, మ్యాథమెటిక్స్, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, ఆడపిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, కరాటే వంటి అంశాలు నేర్పించారు. నగరంలో 20ప్రాంతాల్లో వేసవి వినోద శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకురాలు శారద, ఉషశ్విని, సీహెచ్.రాజేశ్వరి, యూ.దుర్గ, పవన్, ఠాగూర్, లెనిన్ పాల్గొన్నారు.

చిత్రలేఖనంతో సృజనాత్మకత

పెదవేగి: చిత్రలేఖనం విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుదలకు దోహద పడుతుందని శాఖా గ్రంథాలయం గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 20మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల చిత్రాలను గీసి ఆకట్టుకున్నారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ చిత్రలేఖనం విద్యార్థి మేధస్సుకు పదును పెడుతుందన్నారు. వారిలో ఆలోచనాశక్తి పెరుగుదలతో విద్యార్థి మరింత ఉన్నతంగా విద్యాభ్యాసం కొనసాగుతుందని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఇతర సృజనాత్మకత కార్యక్రమాల్లో పాల్గొనాలని, అదే విద్యార్థి భవిష్యత్‌ను ఉన్నతంగా నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు.

చదువుతోనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది

లింగపాలెం: చదువుతోనే జ్ఞాపకశక్తి పెరుగుతుందని లైబ్రేరియన్ సీహెచ్ వీ.రమణ అన్నారు. ధర్మాజిగూడెం, లింగపాలెం శాఖా గ్రంథాలయాల్లో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు చదువువల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. వేమన పద్యాలు, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి ప్రశ్నలు, జవాబులు రాసే విధానం వివరించారు. చెస్, టెన్నికాయిట్, క్యారమ్స్ వంటి ఆటలు ఆడించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. గ్రంథాలయ అధికారులు సీహెచ్ వెంకటరమణ, ఎస్ఏ లతీఫ్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ విజయరాజు



చెంచుగూడెంలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

ఏలూరు రూరల్, మే 20: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు సర్కిల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆర్ఆర్‌పేట వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు సోమవారం ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్‌రాజుతో కలిసి ప్రారంభించారు. పాదచారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

బుట్టాయగూడెం, మే 20: వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చెంచుగూడెం, రేగులకుంట గ్రామాల్లో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు సోమవారం నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు తామా ముత్యాలమ్మ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు వారాల నుంచి వేతన బకాయిలు విడుదల చేయకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, పనిముట్లు, మెడికల్ కిట్లు, ఎండలు అధికంగా ఉండటంతో మజ్జిగ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతివారం వేతనాలు కూలీలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలు విడుదల కాకపోవడంతో అప్పుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌకర్యాలు కల్పించకపోతే కూలీల తరపున పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు నాణ్యమైన సేవలు



డిజిటల్ సేవలు ప్రారంభిస్తున్న ప్రమోద్‌కుమార్

పెదపాడు, మే 20: నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ తెలిపారు. నాయుడుగూడెంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌లో డిజిటల్ సేవలను సోమవారం ఆయన ప్రారంభించారు. 2010లో ప్రారంభించిన నాయుడుగూడెం శాఖ ద్వారా 5610 మంది ఖాతాదారులకు సేవలందిస్తున్నామన్నారు. త్వరలో ఏలూరు రీజియన్ పరిధిలో మరో రెండు శాఖలను ప్రారంభిస్తామని ప్రమోద్‌కుమార్ తెలిపారు. అనంతరం లాకర్ రూం, వివిధ విభాగాలను బ్యాంక్ రీజనల్ మేనేజరు యు.శ్రీదేవితో కలసి ప్రారంభించారు. ఆంజనేయులు, బ్యాంకు మేనేజరు ఎంకేఎస్.శంకర్, కట్నేని సుబ్రహ్మణ్యం, నాగిరెడ్డి, బ్యాంకు ఖాతాదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన సారా, మద్యం ధ్వంసం

ఏలూరు క్రైం, మే 20: ఏలూరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో పట్టుబడిన మద్యం, సారాను సూపరింటెండెంట్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ధ్వంసం చేశారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ కె.విద్యాసుధాకర్, ఎస్ఐ శివ ప్రసాద్ మధ్యవర్తుల సమక్షంలో ఏప్రిల్‌లో పట్టుబడిన మద్యాన్ని, సారాను ధ్వంసం చేశారు. 14 సారా కేసుల్లో 135.8 లీటర్ల సారా, 35 మద్యం కేసులలో 487 బాటిల్స్ సుమారు 257.16 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేశారు.

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనాలు పట్టివేత

పెదపాడు, మే 20: చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు తరలిస్తున్న కోళ్లవ్యర్థాల వాహనాలను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. వాహన యజమాని, డ్రైవర్, చెరువు యజమానులపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కునూరులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

కుక్కునూరు, మే 20: మండలంలో ఆదివాసీ గ్రామాల్లో డయేరియా ప్రబలడంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీపీవో శ్రీనివాస్ విశ్వనాథ్ తెలిపారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం, రోడ్లు తుడవడం, తాగునీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయడం, దోమల నివారణకు యంత్రాలతో పొగ పిచికారి, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎల్‌పీవో రాజా అల్లాహ్, కార్యదర్శి మోహనరావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన సీడీపీవో

పోలవరం, మే 20: అంగన్వాడీ కేంద్రాలను కొయ్యలగూడెం సీడీపీవో పద్మావతి సోమవారం పరిశీలించారు. సమ్మె అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల విధుల నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల తీరు పరిశీలించినట్లు సీడీపీవో తెలిపారు. పోలవరంలో బెస్తావీధి, వడ్డీలపేట, పాతపోలవరం, ఏనుగుల వీధి అంగన్వాడీలను పరిశీలించినట్లు తెలిపారు. సీడీపీవో వెంట పోలవరం మండల ఇన్‌చార్జి సీడీపీవో రాణి సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి ఆశయ సాధనకు కృషి చేయాలి

భీమడోలు, మే 20: ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు సందర్భంగా గ్రంథపాలకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. టంగుటూరు చిత్రపటానికి తుమ్మల ఉమామహేశ్వరరావు, మండే సుధాకర్, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

చింతలపూడిలో వర్షం

చింతలపూడి, మే 20:చింతలపూడి పరిసరాల్లో సోమవారం ఓ మోస్తారు వర్షం పడింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత, ఉక్కపోతకు జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మధ్యాహ్నం వేళకు కొద్దిపాటి వర్షం పడటంతో చల్లని గాలులతో ఊపిరిపీల్చుకున్నారు.

● పోలవరం: మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చిరుజల్లులు కురిశాయి. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి ఉక్కబోతతో ఇబ్బందులకు గురైన ప్రజానీకం వాతావరణం చల్లబడి జల్లులు కురవడంతో ఒకింత ఊరట పొందారు. వాతావరణం మబ్బులతో వర్షాభావ వాతావరణం కనిపించినా చిరుజల్లులు మాత్రమే కురిశాయి.



గృహ సముదాయాల మధ్య పెరిగిన తుప్పలు



పోణంగి రోడ్డులోని టిడ్కో గృహ సముదాయాలు



భవనం లోపల రాలుతున్న సిమెంట్

టిడ్కో భవనాలు శిథిలం..!

లబ్ధిదారులకు కేటాయించని ఇళ్లు

అప్పులపై పెరుగుతున్న వడ్డీ

ఏలూరు టూటౌన్, మే 20: టిడ్కో గృహాల లబ్ధిదారులపై వైసీపీ ప్రభుత్వం కక్ష కట్టింది. లబ్ధిదారులు ఇళ్లు వస్తున్నాయనే ఆశతో వడ్డీలకు అప్పులు తెచ్చి తమ వాటా సొమ్ము చెల్లించారు. ఇళ్లు అందక, ఇటు వడ్డీలు పెరిగిపోతూ లబ్ధిదారులు మానసిక క్షోభకు గురవుతున్నారు. మరోవైపు 90 శాతం నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఐదేళ్లుగా నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతున్నాయి. చివరికి లబ్ధిదారులకు కేటాయించే సరికి భవనాలు ఎలా ఉంటాయని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు సొంతిల్లు ఇవ్వడానికి గత టీడీపీ ప్రభుత్వం అపార్ట్‌మెంట్ల మాదిరి టిడ్కో గృహాలు నిర్మించింది. దాదాపు 90 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. లబ్ధిదారులకు బ్యాంకులు అప్పు ఇస్తున్నట్లు ఒప్పందాలు చేసుకున్నాయి. లబ్ధిదారులు తమ వాటా సొమ్ము నగరపాలక సంస్థకు చెల్లించారు. ఇక ఇళ్లు చేతికి రావడమే ఆలస్యం ఈలోపు 2019 ఎన్నికల కోడ్‌తో గృహాలను లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమానికి బ్రేక్ పడింది. ఎన్నికల తరువాత వస్తుందిలే అని లబ్ధిదారులు సరిపుచ్చుకున్నారు. ప్రభుత్వం మారడంతో టిడ్కో ఇళ్లు అటకెక్కాయి. ఐదేళ్లుగా లబ్ధిదారులు ఇళ్ల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. తమ వాట సొమ్ముకు వడ్డీలు కడుతూనే ఉన్నారు. ఇదిగో ఇస్తున్నాం, అదిగో ఇస్తున్నాం అంటూ వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేయడం తప్ప ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. పైగా లబ్ధిదారులను బెదిరించి టిడ్కో ఇళ్లు లాగేసుకుని సెంటు భూమి ఇస్తున్నామని జగనన్న కాలనీలో సెంటు భూమి ఇచ్చారు. కానీ అక్కడ కూడా నిర్మాణాలు జరగలేదు.

ఏలూరు నియోజకవర్గంలో 6480 గృహాలను పోణంగి, మాదేపల్లి, కొత్తూరులో ప్రారంభించారు. వీటిలో 4272 గృహాలు పునాది స్థాయిలో ఉన్నాయని వాటిని రద్దు చేసింది. లబ్ధిదారులకు సెంటు భూమి కట్టబెట్టారు. మిగిలిన 2208 గృహాలు మాత్రమే ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మూడు రకాల ఇళ్లను నిర్మాణాలు నాటి టీడీపీ ప్రభుత్వం చేపట్టింది. 430ఎస్ఎఫ్‌టీ ఇళ్లకు రూ.లక్ష, 365 ఎస్ఎఫ్‌టీ ఇళ్లకు రూ. 50 వేలు, 300 ఎస్ఎఫ్‌టీ ఇళ్లకు రూ.500 లబ్ధిదారులు తమ వాటాగా నగరపాలక సంస్థకు చెల్లించారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఒప్పందం కూడా చేసుకున్నారు. ఇంత వరకు ఇళ్లు అప్పగించలేదు. 430 ఎస్ఎఫ్‌టీ గృహాలు 720, 365 ఎస్ఎఫ్‌టీ గృహాలు 384, 300 ఎస్ఎఫ్‌టీ గృహాలు 1104 మొత్తం 2208 గృహాలు నిర్మాణం జరిగాయి. ఐదేళ్లుగా ఎవరూ నివాసం లేకపోవడంతో భవనాలు అధ్వానంగా తయారయ్యాయి. పిచ్చి చెట్లు, ముళ్లపొదలతో పాము పుట్టలకు ఆలవాలం అయ్యాయి. స్లాబ్‌లకు పైపెచ్చులు కూడా ఊడిపోతున్నాయి. వైసీపీ ప్రభుత్వం పీడ వదిలిపోతే వచ్చే టీడీపీ కూటమి ప్రభుత్వం తమకు ఇళ్ళు బాగుచేయించి ఇస్తారనే ఆలోచనతో లబ్ధిదారులు ఉన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు కూడా మన ప్రభుత్వం ఏర్పడగానే టిడ్కో గృహాలు బాగుచేయించి సరైన మౌలిక సదుపాయాలు కల్పించి ఇస్తామని వాగ్దానాలు చేశారు.



పగిలిన కిటికీ





భవనంపైన ఇళ్లలో తీగలు





భవనాలపై అల్లుకున్న తీగలు

పది తర్వాత ఇంజనీరింగ్

• ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు ఈ నెల 25 వరకు దరఖాస్తుల స్వీకరణ
• జూలై ఒకటి నుంచి పరిశీలన

ఉన్నత సాంకేతిక విద్య పొందాలనుకునే విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ ఒక వరం. పదో తరగతి పాస్ అయితే చాలు ఈ విద్యా సంస్థలో ప్రవేశం పొందితే ఇంజనీరింగ్ పట్టాతోనే వచ్చేలా రూపకల్పన చేశారు. ఆరేళ్లపాటు ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యను రెసిడెన్షియల్ విధానంలో బోధిస్తుండగా తొలి రెండేళ్ల విద్యను పీయూసీగా, అనంతరం నాలుగేళ్ల విద్యను ఇంజనీరింగ్‌గా పరిగణిస్తారు.

నూజివీడు టౌన్, మే 20: రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఈ నెల 8వ తేదీ నుంచి చేపట్టారు. ఆర్జీయూకేటీలో గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో 2008లో ఉమ్మడి రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యను రెసిడెన్షియల్ విధానంలో బోధిస్తుండగా తొలి రెండేళ్ల విద్యను పీయూసీగా, అనంతరం నాలుగేళ్ల విద్యను ఇంజనీరింగ్‌గా పరిగణిస్తారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లు ఇస్తుండగా, ఈ నెల 8 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ నిర్వహిస్తున్నట్లు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ) శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌ల్లోని నాలుగు వేల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సీట్లకు మరో 400 సూపర్ న్యూమరరీ ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సీట్లకు అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నారు. మరో నాలుగు రోజుల్లో ఈ అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుండగా, 12 రోజులుగా 35 వేల దరఖాస్తులు దాఖలైనట్లు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. ప్రత్యేక కేటగిరిల్లోని విద్యార్థులకు జూలై ఒకటో తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభిస్తుండగా, సాధారణ విద్యార్థులకు జూలై 22 నుంచి వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జూలై 22న నూజివీడు క్యాంపస్ విద్యార్థులకు, ఆర్కేవ్యాలీ విద్యార్థులకు, 24న ఒంగోలు క్యాంపస్ విద్యార్థులకు ఆర్కేవ్యాలీలో, 26న శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు శ్రీకాకుళంలోని ఎచ్చెర్ల క్యాంపస్‌లోనూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

రిజర్వేషన్ ఇలా.

ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్‌లో ప్రవేశానికి రిజర్వేషన్ విధానాన్ని యథావిధిగా కొనసాగిస్తున్నారు. మొత్తం సీట్లలో ఎస్సీలకు-15 శాతం, ఎస్టీలకు-6 శాతం, బీసీ (ఏ)-7 శాతం, బీసీ (బీ)-10 శాతం, బీసీ (సీ) -1 శాతం, బీసీ (డి) -7 శాతం, బీసీ (ఈ) -4 శాతం, ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి (పీహెచ్) - 5 శాతం, సీఏపీ -2 శాతం, ఎన్‌సీసీ -1, స్పోర్ట్స్ - 0.5, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఐదు శాతం వంతున రిజర్వేషన్లు అమల్లో ఉంటాయి.



నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ప్రవేశ ద్వారం

సూపర్ మెరిట్ అయితేనే అడ్మిషన్

ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలలో అడ్మిషన్లు పొందాలంటే సూపర్‌మెరిట్ అయితేనే అడ్మిషన్ సాధ్యమనే పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో దాదాపు 82 శాతం మంది విద్యార్థులు పాస్ కాగా, అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు అనేక మంది ఉన్నారు. 600 మార్కులకు గాను 599 వరకు మార్కులు సాధించడంతో ఈసారి విద్యార్థులు సూపర్‌మెరిట్ అయితేనే అడ్మిషన్లు పొందే అవకాశం ఉంది. గత విద్యాసంవత్సరంలో ఏపీఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో 62 శాతం మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వగా, ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లు పొందిన వారి కటాఫ్ మార్కులు ఈ విధంగా ఉన్నాయి. జనరల్ కేటగిరి, బీసీ (ఏ), బీసీ (డి), ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల కటాఫ్ 582 ఉండగా, బీసీ (బి) విద్యార్థుల కటాఫ్ 581, బీసీ (సీ)లో 561, బీసీ (ఈ)లో 576, ఎస్సీలో 573, ఎస్టీ విద్యార్థులకు 560 మార్కులుగా కటాఫ్ ఉంది. అయితే ఈసారి ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్‌లు పొందాలంటే 590 మార్కులకు పైబడి, మార్కులు సాధించిన విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు దక్కే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

ఫీజులు ఇలా..

ఆర్‌జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లు పొందే విద్యార్థులు పీయూసీలో ఏడాదికి రూ.45 వేలు, ఇంజనీరింగ్‌లో రూ.50 వేలు ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత ఉన్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంది. మెస్ ఛార్జీల రూపంలో ప్రతి విద్యార్థి నెలకు రూ.3 వేల వరకు చెల్లించాలి. వసతి దీవెన ద్వారా నిధులు మంజూరైతే ఆ మొత్తం పోను మిగిలిన మొత్తాన్ని క్యాంపస్‌కు చెల్లించాలి. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు కింద రూ.3 లక్షలతోపాటు, మెస్ చార్జీలు రూ.3 వేలు చెల్లించాలి.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు


కోరుకొల్లులో దుకాణాల్లో తనిఖీ చేస్తున్న ఎస్ఐ ప్రియకుమార్

కలిదిండి, మే 20 : మారణాయుధాలతో, పెట్రోల్ బాటిల్స్‌తో హింసకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రియకుమార్ హెచ్చరించారు. సోమవారం కలిదిండి, కోరుకొల్లులో పెట్రోల్ బంకులు, పలు దుకాణాలను పోలీసు సిబ్బందితో కలసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటిల్స్, టిన్నుల్లో పెట్రోల్ కొడితే బంకులను సీజ్ చేస్తామన్నారు. దుకాణాల్లో మారణాయుధాలు కలిగి ఉండరాదన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని, ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉన్నందున సెంటర్లలో గుంపులుగా సంచరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చాట్రాయిలో వాన..



చాట్రాయి, మే 20: చాట్రాయిలో సోమవారం సాయంత్రం ఒక మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రంగా ఉండటం, సాయంత్రం వర్షం పడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. వేసవి దుక్కులు దున్నుకోటానికి ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.



సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

మండవల్లి, మే 20: మండలంలో రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు సబ్సిడీపై అంద జేయ నున్నట్లు మండవల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జి. వెంకట మణి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి షేక్ జరీనా తెలిపారు. సోమ వారం వారు పెరికేగూడెంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపి ణీ చేసి మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు కిలో రూ.88లు కాగా 50 శాతం సబ్సిడీ పోను రూ.44కే అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే పిల్లిపెసర రూ. 134 కాగా సబ్సిడీపై రూ. 67కు అందజేయనున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు పెరికేగూడెం, లింగాల వీఏఏలను సంప్రదించాలని కోరారు.

నూజివీడు టౌన్: వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు సబ్సిడీపై ఇవ్వనున్నట్లు నూజివీడు మండల వ్యవసాయాధికారిణి ఆలూరి చాముండేశ్వరి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ నూజివీడు మండల అవసరాలకు గాను 121 క్వింటాళ్ళ జనుము, 53 క్వింటాళ్ళ పిల్లిపెసర, 150 క్వింటాళ్ళ జీలుగు విత్తనాలకు ఆర్డర్ పెట్టామని, మరో రెండు రోజుల్లో విత్తనాల పంపిణీని చేపట్టనున్నట్లు తెలిపారు. జనుము కిలో రూ. 88 ఉండగా, సబ్సిడీ పై రూ.44లకు, పిల్లిపెసర రూ.130లు ఉండగా సబ్సిడీపై రూ.67, జీలుగ రూ.88లు ఉండగా రూ.44లకు ఇస్తారన్నారు.

కలిదిండి: సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి విద్యాసాగర్ తెలిపారు. కిలో విత్తనాలు రూ.88 కాగా, 50 శాతం సబ్సిడీ పోను కిలో రూ.44కి ఇస్తున్నామన్నారు. 30 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని, కావాల్సిన రైతులు ఆర్బీకేల్లో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు


మీసాల వేంకటేశ్వరస్వామి

కైకలూరు, మే 20: కైకలూరు శ్రీ భూ సమేత మీసాల వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 21వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి వీఎస్‌కె శేఖర్ తెలిపారు. 21న స్వామివారిని పెండ్లికుమారుడు, అమ్మవారిని పెండ్లి కుమార్తెగా చేయడం 22న దివ్య కల్యాణం, 23న గరుడ వాహనంపై గ్రామోత్సవం జరుగుతాయన్నారు. ప్రతి రోజు శ్రీమన్నారాయణ గోష్ఠి మహిళల ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణంతో పాటు స్వామివారికి విశేషపూజలు జరుగుతాయన్నారు. 22వ తేదీ రాత్రి 7 గంటలకు స్వామివారి దివ్య కల్యాణం ప్రారంభం అవుతుందని, ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

జూన్ 1న హనుమాన్ శోభాయాత్ర

కైకలూరు, మే 20: హనుమజ్జయంతిని పురస్కరించుకొని వచ్చే నెల 1వ తేదీన హనుమాన్ శోభయాత్రలో భాగంగా కైకలూరులో భక్తిపూర్వక పాదయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్, జై హనుమాన్ ధర్మరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. 1వ తేదీన కైకలూరు మార్కెట్ యార్డ్ నుంచి అటపాక వరకు భక్తిపూర్వక పాదయాత్ర నిర్వహిస్తామని, భక్తులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బైక్ చోరీపై కేసు నమోదు

ముదినేపల్లి, మే 20 : డ్రైవింగ్ చేస్తున్న యువకుడు ఫిట్స్ వ్యాధికి గురై పడిపోగా, అతని బైక్‌ను చోరీ అయిన ఘటన వెలుగులోకి వచ్చింది. ముదినేపల్లి పోలీసుల కథనం ప్రకారం ఏలూరు రూరల్ మండలం కోమటిలంక గ్రామానికి చెందిన తెనాలి పవన్ కల్యాణ్ అనే యువకుడు గత నెల 29న బైక్‌పై మచిలీపట్నం వెళ్లి వస్తుండగా, ముదినేపల్లి మండలం కొత్తపల్లి వద్ద ఫిట్స్ వచ్చి పడిపోయాడు. అనంతరం చూడగా బైక్ కనిపించలేదు. దీంతో సోమవారం బాధితుడు బైక్ చోరీపై ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ఎస్ఐ వెంకట్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.



చిత్తపూరులో మరమ్మతులు చేసిన ప్రభుత్వ యునాని ఆసుపత్రి

యునాని ఆస్పత్రికి మరమ్మతులు

» అందుబాటులో డాక్టర్

చాట్రాయి, మే 20: చిత్తపూరులోని ప్రభుత్వ యునాని ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ నిధులతో మరమ్మతులు చేపట్టారు. ఆసుపత్రి లోపల టైల్స్ భవనానికి రంగులు వేయటంతో కొత్తకళ వచ్చింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రభుత్వ యునానీ ఆసుపత్రులు చిత్తపూరు, మచిలీపట్నంలో మాత్రమే ఉన్నాయి. 1960లో ఈ యునానీ ఆసుపత్రిని చాట్రాయిలో ప్రారంభించారు. అప్పట్లో ఈ ఆసుపత్రి నిత్యం రోగులతో రద్దీగా ఉండేది. తిరువూరు, నందిగామ, మైలవరం ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి రోగులు వచ్చేవారు. 1970లో ఈ ఆసుపత్రిని చిత్తపూరుకు మార్చారు. ఇక్కడ కూడా నిత్యం ఆసుపత్రికి స్థానికులతో పాటు దూర ప్రాంతాల నుండి కూడా రోగులు వచ్చేవారు. సుమారు 12 ఏళ్ళ క్రితం ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రిటైర్ కాగా, ప్రభుత్వం 11 ఏళ్ళ పాటు కొత్త డాక్టర్‌ను నియమించలేదు. కాంపౌండర్ వచ్చిన రోగులకు మందులు ఇచ్చి పంపేవారు. డాక్టర్ లేకపోవటంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య తగ్గింది. గత ఏడాది ఈ ఆసుపత్రికి డాక్టర్ శశికళను నియమించారు. అప్పటి నుంచి హాస్పటల్‌కు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. యునానీ ఆసుపత్రిలో సాధారణ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అన్ని రకాల జబ్బులకు ఉచితంగా మందులు ఇవ్వటం జరుగుతుందని ప్రజలు యునానీ వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ శశికళ విజ్ఞప్తి చేశారు.

కలుషిత నీరే దిక్కా?

చెత్తతో నిండి అధ్వానంగా సీబీ కెనాల్



కలిదిండి, మే 20 : గుర్వాయిపాలెం వంతెన సమీపంలో డ్యామ్ వద్ద సీబీ కెనాల్ చెత్తాచెదారంతో అధ్వానంగా ఉంది. ఎగువ ప్రాంతం నుంచి కొట్టుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుకి కూపంగా మారి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ డ్యామ్ వద్ద సీబీ కెనాల్ రెండు పాయలుగా చీలుతుంది. కుడి వైపున పెదలంక ప్రధాన కాల్వ కాగా, ఎడమ వైపున కొండంగి లాకుల కాల్వ ఉంది. ఈ సీబీ కెనాల్ ద్వారా గుర్వాయిపాలెం, అమరావతి, సంతోషపురం, భాస్కరరావుపేట, మూల్లంక, పెదలంక, మట్టగుంట, కొండంగి గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. కొద్దిరోజుల్లో అధికారులు సీబీ కెనాల్‌కు తాగునీరు విడుదల చేయనున్నారు. ఈ పరిస్థితుల్లో తాగునీరు కలుషితమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాల్వల్లో చెత్తాచెదారం పేరుకున్నప్పటికీ పాలకులు, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, కొంతమంది చేపలు, రొయ్యల చెరువుల్లో కలుషిత నీరును కాల్వల్లోకి వదలటంతో సాగు, తాగునీరు కలుషితమవుతోందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సీబీ కెనాల్‌లో చెత్తాచెదారం తొలగించాలని కలుషిత నీరు వదిలే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



స్పోకెన్ ఇంగ్లిష్‌పై శిక్షణ

ముదినేపల్లి, మే 20 : వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా సోమవారం ముదినేపల్లిలోని శాఖా గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లిష్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ టీచర్ పాండురంగారావు విద్యార్థులకు ఇంగ్లిష్ మాట్లాడే విధానం, నేర్చుకునేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. అనంతరం క్యారమ్స్, చెస్ ఆటలను గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు నేర్పించారు.


కైకలూరులో టీడీపీ, ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో వేడుకలు


కలిదిండిలో కేక్ కట్ చేస్తున్న అభిమాన సంఘ నాయకులు

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

కైకలూరు, మే 20: సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ 41వ జన్మదిన వేడుకలను సోమవారం కైకలూరు కోరుకొల్లురోడ్డు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అభిమాన సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు పెన్మెత్స త్రినాథరాజు, బీకేఎం నాని, కేకే బాబు, తెంటు నాగేశ్వరరావు, తలారి రాజేష్, లక్కింశెట్టి మోహన్, సయ్యద్ బాషీద్, ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వీరాబత్తిన సుధా, అభిమాన సంఘం నాయకులు మన్నె అశోక గజపతిరాజు, రంగా, రాధా మిత్రమండలి అధ్యక్షులు కాళ్ళపాలెం బుజ్జి, పట్టణ చిరంజీవి యువత అధ్యక్షులు దుర్గం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే నందమూరి యువసేన అధ్యక్షుడు ఏగిరెడ్డి సురేష్, ఉపాధ్యక్షుడు కుర్మ నవీన్, జక్కా సత్యనారాయణ ఆధ్వర్యంలో కోరుకొల్లురోడ్డు సెంటర్లో పేదలకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఎస్టీ కాలనీలో పేదల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

కలిదిండి: కలిదిండి, కొచ్చెర్ల, గుర్వాయిపాలెం, పరసావానిపాలెంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ప్రయాణికులకు, అభిమానులకు మజ్జిగ పంపిణీ చేశారు. నియోజకవర్గ జూనియర్ ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వీరాబత్తిన సుధ, జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు మన్నె అశోక గజపతి రాజు, ఆంధ్ర, తెలంగాణ రాధా, రంగా మిత్ర మండలి అధ్యక్షుడు పన్నాస పూర్ణచంద్రరావు, యువసేన మండల అధ్యక్షులు దాసరి క్రాంతి, అభిమానులు పాల్గొన్నారు.


గోపవరంలో మాట్లాడుతున్న కొలుసు పార్థసారథి

రాష్ట్రంలో కూటమిదే విజయం : కొలుసు

ముసునూరు, మే 20: రాష్ట్రంలో కూటమిదే విజయమని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని టీడీపీ నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం కాట్రేనిపాడు, గోపవరం, వేల్పుచర్ల, బలివే, చిల్లబోయినపల్లి తదితర గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ పార్టీ కోసం, తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్థసారథిని నాయకులు సన్మానించారు. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గోపవరంలో తెలుగు యువత ఏర్పాటు చేసిన కేక్‌ను సారధి కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు దేవినేని ఢలరాం, గ్రామ అధ్యక్షులు ఎంవీ రామారావు, బొల్లినేని బుజ్జియ్య, మానం ఘంటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

కూటమి విజయం తథ్యం : శాయిన పుష్పావతి

ముదినేపల్లి, మే 20 : రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించటం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శాయిన పుష్పావతి ధీమా వ్యక్తం చేశారు. ముదినేపల్లిలో సోమవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లు వైసీపీ ప్రభుత్వంపై అసంతృప్తిని కనబర్చారని, ఇందుకు నిదర్శనం ఓటింగ్ శాతం పెరగటమేనన్నారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టో కూడా ఓటర్లను విశేషంగా ఆకట్టుకుందని, రైతులు, మహిళలు మరింత ఆకర్షితులై ఓట్లు వేశారన్నారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయగల సత్తా చంద్రబాబుకే ఉందని, అన్ని రంగాల్లో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి అభివృద్ధి బాటలోకి తీసుకురావటం కూడా ఆయనకే సాధ్యమని ప్రజలు గుర్తించి కూటమి వైపు మొగ్గు చూపారని స్పష్టమైంద న్నారు. వైసీపీ నాయకులు తమకు సైలెంట్ ఓటింగ్ ఉందని సంతృప్తి చెందుతున్నారే తప్ప ప్రజలు కూటమి వైపు బలంగా నిలబడ్డారన్నది గుర్తించలేకపోతున్నారని అన్నారు.


సూర్యప్రభ వాహనంపై శ్రీవారు, అమ్మవార్లు

సూర్య ప్రభ వాహనంపై శ్రీవారు

ద్వారకాతిరుమల, మే 20: సప్త అశ్వాలను అధిరోహించిన సూర్యభగవానుని వాహనంగా చేసుకుని... తేజోవిరాజితుడైన చిన్న తిరుమ లేశుడు సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో భక్తులను అనుగ్రహించారు. సూర్య ప్రభ వాహనంపై ఉభయదేవేరులతో శ్రీవారిని ఉంచి ప్రత్యేక అలంకరణ చేసి హారతులిచ్చారు. పిల్లనగ్రోవి ధరించి చిన్ని కృష్ణుని అలంకారంలో ఉన్న స్వామివారు చిరుమందహాసధారియై తన ఉత్సవ వైభవాన్ని వీక్షించే భక్తులకు అభయ హస్తంతో వరాలు కురిపిస్తున్నట్లుగా కనువిందు చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, అర్చకుల మంత్రాల నడుమ ఉభయ దేవేరులతో చినవెంకన్న క్షేత్రపురవీధుల్లో భక్తులను అనుగ్రహించారు.

యోగశ్రీనివాసుడిగా..



యోగశ్రీనివాసుని అలంకారంలో చినవెంకన్న భక్తజనులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. సర్వాభరణాలు ధరించి, పుష్పాలంకరణతో యోగ ముద్రలో కూర్చుని ఉన్న శ్రీవారిని దర్శించిన భక్తులు పరవశించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిత్యం జరుగుతున్న అలంకా రోత్సవాలు సైతం భక్తులను అలరిస్తున్నారు. ఈక్రమంలో వల్మీకంలో ఉన్న యోగ శ్రీనివాసుని దర్శనం చూపురులకు కనువిందైంది.

బ్రహ్మోత్సవాల్లో నేడు

- ఉదయం ఏడు గంటలకు హనుమద్వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం
- రాత్రి ఏడు గంటలకు ఎదుర్కోలు ఉత్సవం
- రాత్రి 8.30 గంటలకు వెండి శేషవాహనంపై తిరువీధిసేవ.

పేదల కోసం పాటుపడిన కొల్లి


నాగేశ్వరరావు చిత్రపటం వద్ద రైతు సంఘం నాయకుల నివాళి

ముసునూరు, మే 20: మండలంలోని గుడిపాడులో భూ పోరాట యోధుడు, రైతు నాయకులు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు 7వ వర్ధంతిని పురస్కరించుకుని రైతు సంఘం నాయకులు, రైతులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, వలసపల్లి రామచంద్రప్రసాద్ (రాముడు), సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు కొల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ నిరుపేదలకు భూ పంపి ణీ కోసం అలుపెరుగని పోరాటం చేసి, ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా పేదలకు పట్టాలను పంపిణీ చేయించిన ఘనత నాగేశ్వర రావుదే అన్నారు. రైతులకు సాగు, తాగునీటి సరఫరా, కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం కోసం కృషిచేసి, జలదర్శిని పుస్తకాన్ని రచించి నాటి సీఎం వైయస్‌తో పుస్తకావిష్కరణ చేయించారని, రైతాంగానికి ఆయన సేవలు మరవలేనివని, నేటి ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని రాయం కుల కోరారు. గుళ్ళపూడి, గుడిపాడు, చెక్కపల్లి, వలసపల్లి రైతులు, నాయకులు పాల్గొన్నారు.

నూజివీడు మున్సిపాల్టీ పరిధిలో బూత్‌ల వారీ పోలింగ్ ఇలా..

నూజివీడు టౌన్, మే 20: నూజివీడు మున్సిపల్ పరిధిలోని 152 పోలింగ్ బూత్ (పీజీ సెంటర్)లో అత్యధికంగా 87.41పోలింగ్ నమోదు కాగా 160 పోలింగ్‌బూత్ (కోటవారిగూడెం)లో అత్యల్పంగా 63.77శాతం పోలింగ్ నమోదైంది.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
142	బాలికోన్నత పాఠశాల	763	559	73.26
143	బాలికోన్నత పాఠశాల	631	448	71.00
144	బాలికోన్నత పాఠశాల	1350	978	72.44
145	బాలికోన్నత పాఠశాల	1093	900	82.34
146	ఐటీఐ కాలేజ్	1034	787	76.11
147	,,	934	804	86.08
148	,,	988	829	83.91
149	ఎస్.ఆర్.ఆర్	1095	732	66.85
150	పీజీ సెంటర్	866	716	82.68
151	,,	548	380	69.34
152	,,	731	639	87.41
153	,,	958	731	76.30
154	మున్సిపల్ ఆఫీస్	1284	938	73.13
155	,,	1018	671	65.91
156	,,	1010	792	71.35
157	,,	873	588	67.35
158	కోటవారిగూడెం	634	488	76.97
159	,,	654	457	69.88
160	,,	530	338	63.77
161	నెహ్రూపేట	742	593	79.92
162	,,	646	484	74.92
163	,,	957	788	82.34
164	,,	1115	865	77.58
165	అజరయ్యపేట	834	611	73.26
166	,,	505	364	72.08
167	ఎస్.ఆర్.ఆర్	722	573	79.36
168	,,	673	562	83.51
169	అజరయ్యపేట	905	787	86.96
170	,,	393	330	83.97
171	ఆర్అండ్‌బీ ఆఫీస్	796	520	65.33
172	,,	677	508	75.04
173	,,	1040	749	72.02
174	పంచాయతీరాజ్	702	572	81.48
175	గొడుగువారిగూడెం	1277	1059	82.93
176	అప్పారావుపేట	1049	757	72.16
177	గాంధీనగర్	456	374	82.02
178	అప్పారావుపేట	962	810	84.20
179	స్టేషన్‌తోట	1072	840	78.36
180	పాతపేట	774	650	83.98
181	,,	971	712	73.33
182	,,	1093	889	81.34
183	విక్టోరియా టౌన్‌హాల్	774	589	76.10
184	,,	810	656	80.99
185	ఎంఆర్ అప్పారావు కాలనీ	1347	1120	83.15
186	,,	985	800	81.22
187	,,	1399	1177	83.85
188	ఎంప్లాయీస్ కాలనీ	774	617	79.72
189	,,	1162	877	75.47